ప్రజల మాట ప్రగతి బాట

వైరా నియోజకవర్గం



# ఆరు గ్యారెంటీలు 60 ఏళ్లుగా ఎటెళ్లాయి..

◆ **బోనకల్లు మండల ప్రచారంలో ఎంపీ నామా నాగేశ్వరరావు**

బోనకల్లు, నవంబర్17: ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలు చెబుతున్న కాంగ్రెస్ పార్టీ 60 ఏళ్లుగా ఎక్కడికి పోయిందని ఎంపీ నామా నాగేశ్వరరావు ప్రశ్నించారు. రావినూతల గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు, కొండబాల కోటేశ్వరరావుతో కలిసి శుక్ర వారం ఆయన ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ప్రస్తుతం ఎన్నికల సమయంలో ప్రజలను మోసం చేసే విధంగా ఎన్నికల ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. పదేళ్ల సీఎం కేసీఆర్ పాలనలో ఈ రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు. పార్టీలకు అతీతంగా సీఎం కేసీ ఆర్ రాష్ట్రంలో సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు అండగా నిలిచారన్నారు. మూడోసారి సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రి అయితే మరింత అభివృద్ధి జరుగుతుందని, దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు మాట్లాడుతూ మధిర నియోజకవ ర్గంలో ప్రజలు అభివృద్ధి, సంక్షేమం కోరుతూ కమల్‌రాజు వెంటే మేముంటామని తండోపతం డాలుగా ప్రచారంలో పాల్గొంటున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ మాటలకే పరిమితంగా వ్యవహ రిస్తూ ప్రజలను మోసం చేసే విధంగా వ్యవహరిస్తున్నదని, మధిర నియోజకవర్గ అభివృద్ధికి అభ్యర్థి కమల్‌రాజు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. కారు గుర్తుపై ఓటు వేసి మధిర గడ్డపై గులాబీజెండా ఎగురవేయాలని కోరారు. కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, మండల అధ్యక్షుడు చేబ్రోలు మల్లికార్జునరావు, మండల కార్యదర్శి మోదుగుల నాగేశ్వరరావు, రైతుబంధు కన్వీనర్ వేమూరి ప్రసాద్, సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్, ముడా వత్ సైదా, షేక్ పెంటూసాహేబ్, పారా ప్రసాద్, బాణోతు కొండ , మంకెన రమేష్, పెంట్యాల పుల్లయ్య, బాణోతు కృష్ణ, బోయినపల్లి మాధవరావు, తాళ్లూరి ప్రేమానందం, బొమ్మకంటి సైదులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీ నామా నాగేశ్వరరావు, పక్కన కమల్‌రాజు, కొండబాల

## సినీహీరో సుమన్ వాహనం తనిఖీ



సినీహీరో సుమన్‌తో పోలీసు సిబ్బంది

కొణిజర్ల, నవంబర్17: ఎన్నికల నేపథ్యంలో కొణిజర్ల వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద సినీహీరో సుమన్ వాహనాన్ని పోలీసులు శుక్రవారం తనిఖీ చేశారు. భద్రాచలం నుంచి హైదరాబాద్ వెళ్తున్న సుమన్ వాహనాన్ని కొణిజర్ల వద్ద పోలీసులు ఆపి పరిశీలించారు. తనిఖీ అనంతరం ఎన్నికల సిబ్బందితో సుమన్ ఫొటోలు దిగి అక్కడి నుంచి వెళ్లిపోయారు.

## రూ.2.33 లక్షల నగదు సీజ్

కొణిజర్ల, నవంబర్17: ఎటువంటి ఆధారాలు లేకుండా తరలిస్తున్న రూ.2.33 లక్షల నగదును ఎస్సై శంకర్‌రావు శుక్రవారంసీజ్ చేశారు. కొణిజర్ల పోలీస్ స్టేషన్ ఎదురుగా ఎస్సై తన సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా వి. కామేశ్వరరావు అనే వ్యక్తి కారులో ఎలాంటి ఆధారాలు లేకుండా రూ.2.33 లక్షల నగదును తరలిస్తుండగా నగదును స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు తెలిపారు.





కారును తనిఖీ చేస్తున్న ఎస్సై శంకర్‌రావు, సిబ్బంది

# మదన్‌లాల్ గెలుపును కాంక్షిస్తూ ప్రచారం



కొణిజర్ల : తుమ్మలపల్లిలో సమావేశమైన బీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తలు,



వైరా టౌన్ : ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

కొణిజర్ల, నవంబర్17: బీఆర్ఎస్ వైరా నియోజకవర్గ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ గెలుపు కోరుతూ బీఆర్ఎస్ నాయ కులు మండలంలో విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను, మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుపై ఓటు వేసి మదన్‌లాల్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ నెల 21న వైరాలో జరిగే సీఎం కేసీఆర్ ప్రజాశీ ర్వాద సభ విజయవంతానికి జనసమీకరణకు గ్రామాల్లో సమా వేశాలు నిర్వహించి ప్రణాళికలు రూపొందిస్తున్నారు. కార్యక్ర మంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**మదన్‌లాల్ గెలుపే ధ్యేయంగా పనిచేయాలి**

వైరాటౌన్, నవంబర్17 : వైరా మున్సిపాలిటీలో బీఆర్ఎస్ అభ్యర్థి బానోతు మదన్‌లాల్ గెలుపే ధ్యేయంగా ప్రతిఒక్కరూ పనిచేయాలని వైరా పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు మద్దెల రవి కోరారు. వైరాలోని 1,2,4,5,7,8,9,15,16,19, 20 వార్డుల్లో మదన్‌లాల్ విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటి ప్రచా రంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ముఖ్య నేతలు, కౌన్సిలర్లు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో మదన్‌లాల్ ప్రచారం

కొణిజర్ల, నవంబర్17: వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ నేడు మండలంలో పర్యటించను న్నట్లు మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు చిరంజీవి తెలిపారు. శని వారం ఉమండలంలోని ఉప్పలచెలకలో ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తారన్నారు. విక్రమ్‌నగర్, గద్దలగూడెం, అంజనా పురం, గుబ్బగుర్తి, పెద్దరామాపురం, లక్ష్మీపురం, మంగాపురం, మేకాలకుంట, సింగరాయపాలెం గ్రామాల్లో పర్యటిస్తారన్నారు.

## 21న వైరాలో ప్రజాశీర్వాద సభ

కొణిజర్ల, నవంబర్17: ఈ నెల 21న వైరాలో నిర్వహించ నున్న సీఎం కేసీఆర్ ప్రజాశీర్వాద సభను విజయవంతం చేయా లని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పోట్ల శ్రీనివాసరావు కోరారు. అంజనాపురం, గుబ్బగుర్తి, పెద్దరామాపురం గ్రామాల్లో శుక్ర వారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లా డారు. శనివారం మండలంలోని అంజనాపురం, గుబ్బగుర్తి, పెద్దరామాపురం గ్రామాల్లో వైరా బీఆర్ఎస్ అభ్యర్థి బాణోతు మదన్‌లాల్ పర్యటిస్తారని, మదన్‌లాల్‌కు ఘన స్వాగతం పల కాలని కోరారు. ఈ నెల 21న వైరాలో జరిగే కేసీఆర్ ప్రజాశీ ర్వాద సభ విజయవంతానికి భారీగా జన సమీకరణ చేయాలని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రాంబాబు, రవి, చల్ల గుండ్ల సురేశ్, బాబులాల్, నాగేశ్వరరావు, ప్రసాద్, బాల స్వామి, రోషన్‌బేగ్, కృష్ణ, ముస్తఫా, రామారావు, వడ్లమూడి గోపాలరావు, నరసింహారావు, యాదయ్య, విజయ, తులసి రామ్, సోందు, రవి, చందర్, సతీశ్, రామ్మూర్తి, నరసింహా చారి, వెంగళరావు, విష్ణు, కొర్రా కృష్ణ కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

# ప్రచారంలో దూసుకుపోతున్న బీఆర్ఎస్



కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు,



బీఆర్ఎస్‌లో చేరిన వారికి గులాబీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ (ఫైల్)

◆ **గడప గడపకూ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న నాయకులు, కార్యకర్తలు**

కారేపల్లి, నవంబర్ 17 : ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ దూసుకుపోతున్నది.ఆ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామశాఖ, బూత్‌లెవల్ కమిటీలు గ్రామాల్లో గడప గపడకు వెళ్లి గడిచిన పదేళ్లలో ప్రభుత్వం చేపట్టిన అభి వృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తున్నారు. ఎన్నికల సందర్భంగా సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మ్యానిఫె స్టోను ప్రజల ముందుంచి కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ మదన్‌లాల్‌ను భారీ మెజార్టీతో గెలి పించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ఆయా గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులకు ఓటర్లు ఘనస్వాగతం పలుకుతున్నారు. మండలంలో అతి పెద్ద పార్టీగా అవతరించిన బీఆర్ఎస్ పార్టీ మెజార్టే లక్ష్యంగా పని చేస్తుందనడంలో సందేహం లేదు. బీఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ మదన్ లాల్ ఇప్పటికే మండలంలోని 30 గ్రామ పంచాయ తీల్లో పర్యటించి ఎన్నికల ప్రచారం పూర్తి చేశారు. ప్రచా రంలో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని చూసి పలు పార్టీలకు చెందిన వందలాది కుటుంబాల వారు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు.



విశ్వనాథపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు